

అప్పుడు
ఇప్పుడు
ఎప్పుడూ
ఆరోగ్యమే
మహాభాగ్యం
అందుకే
అనారోగ్యానికి
సంబంధించిన
సమస్యలకు
గవర్నర్ స్వర్ణపతాక విజేత ప్రఖ్యాత ప్రజా వైద్యులు

డాక్టర్ కూటికుప్పల
సూర్యారావు

నిర్వహించనున్న ప్రత్యేక

**ప్రజా వైద్య వేదిక**

అతి త్వరలో




సూర్యంకు ఆ రోజు ఫ్యాక్టరీలో బోనస్ డబ్బులిచ్చారు. డబ్బులు రాగానే లక్ష్మణ్‌ను కలిసి ఇదిగో "ఈ డబ్బులు కూడా ఎవ్వరికన్నా ఇవ్వు" అని ఇచ్చాడు. వడ్డీ ఎంత వస్తుంది. ఏం చెయ్యాలి— అని అప్పుడే లెక్కలు పెట్టుకున్నాడు.

సూర్యం నిజంగా చాలా మంచి వ్యక్తి. ప్రతి పైసా ఇంటికి ఖర్చు చేసేవాడు. జీతంరాగానే పిల్లలకు స్వీట్స్, భార్యకు పూలు తీసుకెళ్ళేవాడు. ఆఫీసులో ఒకసారి జీతం పెరిగిన ఏరియర్స్ వచ్చినవి. అదే అతని ఆనందాన్ని పెరించింది.

లక్ష్మణ్ వచ్చి "ఏం చేస్తావోయ్ ఈ డబ్బులు నా దగ్గర పెడితే నాలుగు శాతం వడ్డీ ఇస్తాను. ఆడబ్బులో, నా దగ్గర ఓ చిట్టీ వేసుకుంటే డబ్బు రెట్టింపవుతుంది. జీతం డబ్బులో ఏం కూడబెడ్తాం. ఇది మంచి వ్యాపారం అని ఏవో ఏవో చెప్పాడు. సూర్యం అలాఅలా అలలులా ఎగిరాడు. తన ఆయువుపట్టు అతనికి అందించాడు.

సూర్యం డైరీలో డబ్బులు మూడింతలయ్యాయి. ప్రతినెల ఫస్టు తారీఖున పెరిగే డబ్బులను చూసుకుంటూ మురిసిపోయాడు. ఈసారి ఎత్తే చిట్టీతో ఇంట్లో ఫర్నీచరు కొనాలని నిశ్చయించుకున్నాడు. భార్యకు చెప్పాడు, మురిసి పోయింది. ఆమె పక్కింటి వారికి చెప్పింది. పిల్లలు: డాడీ ఎప్పుడు తెస్తున్నారు అని నిలదీసి అడగటం మొదలెట్టారు. తొందరగానే తెస్తాను బాబు అన్నాడు.

"డాడీ! మనమొక ఫ్రిడ్జ్, టీ.వి. కొనుక్కోవాలి. మా ఫ్రెండ్ ఇంట్లో అన్నీ వున్నాయి". 'ఓ' తప్పక తెస్తాను అన్నాడు. కానీ చిట్టీ రాగానే మనస్సు మరొక విధంగా ఆలోచించింది. ఈ డబ్బులు ఇంకెవ్వరికైనా ఇస్తే, వడ్డీ వస్తుంది. ఆ వడ్డీతో నెల వాయిదాలపైన కొనవచ్చు అనుకున్నాడు. ఇచ్చేశాడు. ఈ విధంగా


**సౌందర్యప్రియ**

అందమే ఆనందం
ఆనందమే జీవిత మకరందం
అన్నది ఒట్టిమాట కాదు
అందుకే
అందం గురించి
'సౌందర్య ప్రియ'
'ఉదయంవీక్లీ'
మహిళా పాఠకుల కోసం
'భానుప్రియ'
అందమైన సలహాలతో
అలరించబోతున్నారు






# మిగిలింది చివరకు

ప్రతిమారు వాయిదాలు వేస్తూనే వున్నాడు. తన ఆఫీసు లోంచి ఎన్ని లోన్లు వస్తే అన్నింటిని తీసి వడ్డీకి ఇవ్వ సాగాడు. డైరీ పేజీలలో వేలు, లక్షల్లో కనిపించసాగా యి. తాను లక్షాధికారి, అబ్బా! వ్యాపార రహస్యం తెలియనివాళ్ళు ఎంత యాతన పడ్తారు అని సంబర పడిపోయాడు. భార్యకు చెప్పాడు "సర్లే — సంబడం" మూతితిప్పింది. "పనికిరాని పైస ఎంత వుంటే ఏం" అని మనస్సులో బాధపడింది ఆ ఇల్లాలు. నిజమే అన్నింటిని వాయిదా వేశాడు. ప్రతి పైసాను వడ్డీతో లెక్కకట్టే భర్త మనస్సును బాగుచేసే వాడు ఎవ్వడూ లేడని నిర్ధారించుకుంది.

లక్ష రూపాయలు తీసుకొచ్చి బ్యాంకులో వేసు కుని హాయిగా, తృప్తిగా వుండి, తన ఇంటి వారిని సంతోషంగా వుంచుదామని నిశ్చయించుకున్నాడు సూర్యం.

లక్ష్మణ్‌ను వెళ్ళి అడిగాడు "ఒరేయ్ వడ్డీలకిప్పిం చిన వారందరి దగ్గరి డబ్బులు నాకు తిరిగి ఇప్పించు ఇక నేను ఈ వ్యాపారాన్ని మానేద్దామనుకుంటున్నాను."

"ఏరా! పిచ్చోడా! వడ్డీ ఇమ్మంటే ఇస్తారు. కానీ "అసలు" ఎవ్వరు తొందరగా ఇస్తారురా! ఓపికపట్టు అన్నాడు. ఈ జవాబు తట్టుకోలేకపోయాడు, బ్రతిమి లాడాడు.

అసలు తీసుకున్న డబ్బుల నుండి కొంత మాఫీ చేస్తే వాళ్ళిస్తారట అని సలహా ఇచ్చాడు.

డబ్బులు తొందరగా వస్తాయి కదాని సర్లే అన్నాడు.

వచ్చిన డబ్బులు లెక్క చూసుకున్నాడు. ఇన్నాళ్ళూ వడ్డీ రూపంలో వస్తాయనుకున్న డబ్బులు, అసలు కల్పి, తాను ఇచ్చిన దానికి సమానంగా వున్నాయి. అనవస రంగా ఇంతకాలం ఇతరుల దగ్గర వుంచినందుకు వ చ్చింది వడ్డీకాదు. పోయింది ఆనందం — మిగిలింది విషాదం.

# భారతీయం



కన్నీరు జారితే
జాలి కొందరికి
పన్నీరు జల్లితే
పరవశం మరికొందరికి
కానీ,
పన్నీరు హరించుకుపోతుంది
కన్నీరు కరిగిమరిగి
అడుగున దాగి బడబాగ్నిలా
ప్రజ్వలిస్తుంది
అందుకే,
పన్నీటిజల్లు దావాలని చూడకు
కన్నీటి ధార రావాలని కోరకు

—డా., ముక్తేవి భారతి


## అంతేకాదు

ప్రతివారం రెండు ఉత్తమ ప్రశ్నలు ఎంపిక చేసి విజేతలకు ఈ శీర్షిక సమర్పకులు రెండు చీరెలు బహుమతిగా అందించనున్నారు. మీ ప్రశ్నలతో బాటు ఈ క్రింది కూపన్ పూరించి పంపండి

ఈ శీర్షిక సమర్పకులు
పాంచజన్య టెక్స్‌టైల్స
తెలంగాణా, రాయలసీమలకు
బాంబే డైయింగ్
వారి అప్రూవ్‌డ్ హోల్‌సేల్ డీలర్

'సౌందర్యప్రియ కూపన్'

పేరు: ____________

ఊరు: ____________

చిరునామా: ____________